


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 11 మే 2024 9 పేజీలు




## పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో
# కాంగ్రెస్‌కు వీస్తున్న వ్యతిరేక పవనాలు

- గడ్డం వంశీకృష్ణకు ఆదిలోనే హంసపాదు
- ప్రతి సర్వేలో మూడో స్థానంలో కాంగ్రెస్.!?



సూర్య-గోదావరిఖని

పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు బహిరంగ ంగా చెబుతున్నారు. దివంగత నేత జి.వెంకటస్వామి(కాకా) రెండవ తరం వారసుడిగా రాజ కీయాల్లోకి అరంగేట్రం చేసిన గడ్డం వంశీకృష్ణ ఆదిలోనే తన రాజకీయ భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ ప్రశ్నార్థకంలోకి నెట్టివేసిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇక్కడి పార్ల మెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యే లుగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారం టీలను అమలు చేయకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది.

2 లో..

## లోక్ సభ ఎన్నికలకు
# కట్టుదిట్టమైన భద్రత

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్య జగిత్యాల

లోక్ సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నాం, శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ , కేంద్ర బలగాలు, ఛత్తీస్గఢ్ హోమ్ గార్డ్స్ –800 మంది, అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో వాలంటీర్ కూడా (మిగతా 2లో)

## అమలు గాని హామీలతో
# మోసం చేసిన కాంగ్రెస్



- దేవుని పేరు చెప్పుకునే బిజెపి వేములవాడ దేవస్థానానికి చేసింది ఏమిటి ?
- బిజెపి పాలనలో నల్లధనం రాలే, అచ్చేదిన్ రాలే...
- బతుకమ్మ చీరలతో నేతన్నలను కాపాడుకున్నాం
- కాంగ్రెస్ పార్టీ హయాంలో నేతన్నలు, రైతులు చనిపోయే పరిస్థితి
- సిరిసిల్ల రోడ్ షోలో బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్



సూర్య రాజన్న సిరిసిల్ల.

అమలు గాని హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మద్దతుగా సిరిసిల్లలో జరిగిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొన్నారు. స్థానిక నేతన్న చౌక్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసినప్పటికీ బస్సుల్లో మహిళలు (మిగతా 2లో)

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

*(మొదటి పేజీ తరువాయి)*

ఉపయోగిస్తామని అన్నారు.

**జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు**

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 807 , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120, జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళ లు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు.

**స్వాధీన పరుచుకున్న వివరాలు**

ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 2,21 ,53,310 రూపాయలు,. లిక్కర్ లీటర్ల లో 2769 సుమారుగా అంచనా విలువ 14,43,015 రూపాయలు అన్నారు. ఇతర సామాగ్రి సుమారుగా అంచన విలువ రూ 67,45,011, గోల్డ్1.506 కిలోలు సుమారుగా అంచన విలువ రూ 90,00,000 ఉంటుందన్నారు. గంజాయి 15.81 కిలోలు సుమారుగా అంచన విలువ 3,95,000, సీజ్ చేసినా నగదు, లిక్కర్, గంజా గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 3,97,36 ,336 ఉంటుందన్నారు.

**ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 612**

గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది. 246 ఎన్ బి డబ్ల్యుఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 06 నమోదు కావడం జరుగుతుందన్నారు.

**లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది , ఇప్పటికే జిల్లా లో ఉన్న మొత్తం 45 ఆయుధములు డిపాజిట్ కాబడినవి. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉండరాదని, లాడ్జీలు, గెస్ట్హౌస్‌లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువుల తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అమలు గాని హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

*(మొదటి పేజీ తరువాయి)*

కొట్టుకునే పరిస్థితి తోపాటు ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు బంధును కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అందించకుండా మోసం చేసిందని, ప్రస్తుతం రైతులు పండించిన పంటను కూడా కొనే పరిస్థితి లేదని కేసీఆర్ అన్నారు. దేవుని పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కునే బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,స్థానిక ఎంపీ బండి సంజయ్ వేములవాడ దేవస్థానానికి ఏం చేశారో చెప్పాలని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రశ్నించారు. ఇటీవల వేములవాడ పర్యటించిన నరేంద్ర మోడీ వేములవాడకు ఒక పైసా నిధులు ప్రకటించలేదని విమర్శించారు. మోడీ వస్తే ఒక్కొక్కరి ఎకౌంటులో 15 లక్షల నల్లధనం వేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ,సిరిసిల్ల వాసులకు ఎవరికైనా 15 లక్షలు వచ్చాయా అని కేసిఆర్ ప్రశ్నించారు. బిజెపి కాలంలో అచ్చేదిన్ రాలేదు, అమృత్ కాల్ రాలేదన్న ఆయన ప్రజలేవరికి న్యాయం జరగలేదని విమర్శించారు. తమ హయాంలో నేత కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టామని,బతుకమ్మ చీరల పథకంతో నేత కార్మికులను ఆదుకున్నామని కేసీఆర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిరిసిల్ల నేత కార్మికుల ఆత్మహత్యలపై తాను ఎంతో కలత చెంది పార్టీ డబ్బు 50 లక్షల తో ట్రస్ట్ ఏర్పాటుచేసి సిరిసిల్ల పద్మశాలి బిడ్డలను ఆదుకున్న విషయాన్ని కేసిఆర్ గుర్తు చేశారు. నేత కార్మికులకు రావాల్సిన 370 కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోతే, బాధతో మాట్లాడిన విషయాన్ని పెద్దది చేసి తనపై 48 గంటల నిషేధాన్ని విధించారని కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, చదువుకున్న వినోద్ కుమార్ గెలిపిస్తే తమకు అండగా ఉంటాడని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రజలను కోరారు. ఉద్యమ కాలంలో తనను ఎంపీగా రెండున్నర లక్షలకు పైగా మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిన గడ్డ కరీంనగర్ అని, అటువంటి గడ్డ వినోద్ కుమార్ ను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నాడని, జిల్లా రద్దు కాకుండా ఉండాలంటే బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకోవాలని కెసిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పార్లమెంటు అభ్యర్థి వినోద్ కుమార్, జెడ్పి చైర్మన్ నేలకొండ అరుణా రాఘవరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు,మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు తుల ఉమ, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య తో పాటు వేలాది సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్‌కు వీస్తున్న వ్యతిరేక పవనాలు

*(మొదటి పేజీ తరువాయి)*

ముఖ్యంగా రైతు లు, మహిళలు కాంగ్రెస్ పార్టీ తమను నమ్మించి మోసం చేసిందని, ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మే పరిస్థితిలో తాము లేమని తేల్చి చెబుతుండడంతో 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే అవకా శాలు లేకపోలేదు. ఈ విషయాలను పక్కన పెడితే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు కాకా తనయులు ఎమ్మెల్యే లుగా ఉండడం, ఇప్పుడు తాజాగా ఎంపీగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తనయుడు పోటీకి సిద్ధపడుతుండంతో ఇక్కడి దళిత సామాజిక వర్గాలు సైతం వంశీకృష్ణ ను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వివేక్ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉండడంతో కొప్పుల ఈశ్వర్ కు ఆ సామాజిక వర్గం పూర్తిగా మద్దతునిస్తోంది. ఇక మాదిగ సామాజిక వర్గం విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేస్తూ వస్తుందని మొదటి నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతుండడం, బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు పూర్తిస్థాయిలో మద్దతునిస్తుండడంతో కాంగ్రెస్ అభ్యర్థికి ఎస్సీల ఓట్లు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం కావడంతో ప్రజల నుండి ఆ పార్టీకి తీవ్ర వ్యతిరేకత వస్తుండడం, నిన్న మొన్నటి వరకు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఇద్దరు ఎమ్మెల్యేలు మినహా మిగతా అందరూ వంశీకృష్ణ కు ఎంపీ టికెట్టు ఇవ్వవద్దని పార్టీ హై కమాండ్ పై ఒత్తిడి తీసుకవచ్చిన విషయాన్ని ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఒక్కసారిగా ఏం జరిగిందో ఏమో గాని అందరూ ఎమ్మెల్యేలు కలిసి వంశీకృష్ణకు మద్దతునిస్తున్నామని బహిరంగంగా ప్రకటించడం, సభలు సమావే శాల్లో పెద్దపల్లి అడ్డా.. గడ్డం వారి అడ్డా... అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నడం పట్ల ప్రజలు మన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి కాకా రెండవ తరం వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన వంశీకృష్ణకు ఆదిలోనే హంసపాదు ఎదురవు తుందా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. కానీ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావాలంటే వంశీకృష్ణ గెలుపు తప్పనిసరి అనే ఆలోచనలో మంత్రి శ్రీధర్ బాబు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి శ్రీధర్ బాబు పూర్తిస్థాయిలో వంశీకృష్ణకు మద్దతునిచ్చి గెలుపు కోసం కష్టపడుతున్నప్పటికీ పార్టీ క్రింది స్థాయి క్యాడర్ మాత్రం పూర్తిస్థాయిలో పనిచేయడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గెలిచిన ఎమ్మెల్యేలు క్రింది స్థాయికి క్యాడర్ ను పూర్తిగా మరచి పోవడం, అసలు క్యాడర్ స్థితిగతులు, జీవనశైలి, ఆర్థికపరమైన అంశాలపై ఏమాత్రం కూడా అవగాహన లేకుండా వ్యవహరించడంతో ఈసారి జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోనున్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి తోడు పలు సంస్థలు నిర్వహిస్తున్న సర్వేల్లో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానంలో ఉండడం కొసమెరుపు.



## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వస్తువుల వితరణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా కూలి పని చేసుకునే కార్మికుల పిల్లలకు, కార్మికులకు వస్త్రాల పంపిణీ అన్నప్రసాద వితరణ పిల్లలకు ఆటవస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ,రూపా, హాసురుప్ ,సాజిద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యుపిఎస్సి, ఎన్డిఏ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**



యూపీఎస్సీ , ఎన్డీఏ వెలువరించిన పరీక్ష ఫలితాలలో కరీంనగర్ జిల్లాలో పేద విద్యార్థుల కోసం స్థాపించబడిన రుక్మాపూర్ సైనిక పాఠశాల అయిదు గురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు డిసెంబర్ జనవరి నెలలో జరిగే ఎస్.ఎస్.బి ఇంటర్వ్యూకి సెలెక్ట్ అయ్యారు. గతంలో కూడా 2022 సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు(క్యాడెట్ అశోక్ సాయి, క్యాడెట్ ఉమాకాంత్) ఎయిర్ఫోర్స్ విభాగంలో కమిషన్డ్ ఆఫీసర్స్ గా ప్రతిభ కనబరిచారు. ఎస్ ఎస్ బి ఇంటర్వ్యూకి అర్హత పొందిన సందర్భంగా ఆ అయిదుగురు విద్యార్థులు వీ. అభిలాష్, ఆర్. సిద్ధార్థ జీ. వినయ్ కుమార్, జే. నర్సింహులు, ఎం. విష్ణు వర్ధన్ లను తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సెక్రెటరీ సీతాలక్ష్మి, డైరెక్టర్ కే. సీ. రావ్, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సీఎచ్. లచ్చయ్య, ఓఎస్డీ పీ. ఎస్. శర్మ విద్యార్థులను అభినందించారు.అలాగే ఈ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందించారు.



## పోలింగ్ ముగింపుకు 48 గంటల ముందు నుంచి సైలెన్స్ పీరియడ్ గా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య, జగిత్యాల**

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శు క్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల దృష్ట్యా 04- నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని 020- కోరుట్ల, 021- జగిత్యాల, 02- పెద్దపల్లి (sc) పార్లమెంటు నియో జక వర్గం పరిధిలోని 022 – ధర్మపురి సెగ్మెంట్ పరిధిలలో ప్రజా ప్రాతీ నిత్యం చట్టం 1951 సెక్షన్ 126 ప్రకారం 144 విధించబడు తుందని తెలి పారు. ఇట్టి కాలంలో నగదు, బహుమతులు, మద్యం పంపిణీ వంటి అసాం ఘీక కార్యకలాపాలు నిర్వహించ కూడదని, ఓటర్లను ప్రేరణకు గురిచే యకూడదని తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరా లను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజ్ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పేద ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు

**- రత్నాకర్ రావు వర్ధంతి సభలో కర్ణాటక మంత్రి బోసురాజు**

**సూర్య -కోరుట్ల**

మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు పేద ప్రజల పక్షపాతి అని కర్ణాటక రాష్ట్ర చిన్న తరహా నీటిపారుదల శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి బోసురాజు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన రత్నాకర్ రావు నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి జువాడి రత్నాకర్ రావు మాలాంటి ఎందరికో ఆదర్శప్రాయుడని పేద ప్రజలకు ఏ విధంగా సహాయ పడాలో ఆయన నుంచే నేర్చుకున్నామని అన్నారు అంతకుముందు మాట్లాడిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు తమ తండ్రి స్వర్గీయ రత్నాకర్





రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు . కృష్ణారావు మాట్లాడుతూ నాన్న ఆశయ సాధన కోసం తాము నిరంతరం పాటుపడుతున్నామని నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటకకు చెందిన శాసనసభ్యులు మంత్ర గౌడ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ,కోరుట్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొంతం రాజం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు మచ్చ కవిత,మేకల నర్సయ్య ,పట్టణ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎంబేరి సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్ ,నేమూరి భూమయ్య, కటకం దివాకర్, కొత్తపెల్లి రాజేందర్ ,కొత్తపెల్లి రాజారెడ్డి ,లింగారెడ్డి ,దాసరి రాజేశం ,నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేతి పంపును ప్రారంభించిన ఎంపీటీసీ

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోని 4వ వార్డు,బీసీ కాలనీలోనీ భూ లక్ష్మి, మహాలక్ష్మి దేవతల విగ్రహాల సమీపంలో, చేతి పంపు కావాలి అని కొద్ది రోజుల క్రితం నాలుగో వార్డ్ గ్రామ ప్రజలు త్రాగడానికి నీటి సమస్య ఉంది అని నీటి కొరత ఎక్కువగా ఉన్నందున స్థానిక ఎంపీటీసీ గాజుల మల్లేశం తెలుపగా స్పందించి బీసీ కాలనీలో చేతి పంపు వేయించి శుక్రవారం ప్రారంభించారు .తను మాట్లాడుతూ బిసి కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని తన దృష్టికి తీసుకురావడంతో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని 130,000 లక్షల రూపాయల ఎంపీటీసీ నిధుల ఖర్చులతో చేతి పంపు వేయించామన్నారు. ఈ సందర్బంగా కాలనీ మహిళలు ఎంపీటీసీ గాజుల మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు సిరుమల్ల గురువయ్య, మాజీ సర్పంచ్ దుర్గం లింగయ్య, సోమిశెట్టి రమేష్, జల్లెల్ల రాములు, గాజుల నరేష్ మంతెన సతీష్, దేవి నరేష్, గోపినవేణి సతీష్,గుండ్ల చంద్రమౌళి కాలనీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ గణేష్ స్వీట్ షాప్‌పై కేసు నమేదు

**సూర్య మేడిపల్లి**



బిమేడిపల్లి మండలకేంద్రంలో నీ బాలాజీ గణేష్ స్వీట్ షాప్ లో14సంవత్సరాల బాల కార్మికుడు పనిచేస్తున్న సమాచారం మేరకు లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సురేంద్ర కుమార్ శుక్రవారం రోజు స్వీట్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు.అట్టి షాప్ లో మైనర్ బాలుడు పనిచేయటాన్ని గుర్తించి స్వీట్ షాప్ యజమాని సురేష్ చోయల్ పై స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా ఏస్ ఐ శ్యామ్ రాజ్ కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఏస్ ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా మైనర్ బాలుర తో పనిచేయిస్తే చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఖటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

**సూర్య ఎండపల్లి**

మండలంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన ధోని పెల్లి మనోజ్ గత నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందగా సమాచారం తెలుసుకున్న ఎండపల్లి ఎంపిటిసి ఎండి బషీర్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ముందస్తు మాతృ దినోత్సవ వేడుకలు...

**సూర్య మెట్‌పల్లి:-**



అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా స్నేహాలయ కిట్టి పార్టీ ఆద్వర్యంలో ముందస్తు మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పడిగల కవిత నివాసంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, కోట ధనలక్ష్మి, బండారి పావని, రేవతి, హరీష ఎలగందుల సంధ్య, దేవరశెట్టి మంజుల, అనంతుల స్మిత, చిలమంతుల రాధ, తాటికొండ అరుణ పాల్గొన్నారు.



## పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్**

**సూర్య జగిత్యాల**

పేద ప్రజల జీవితాలతో బిజెపి ప్రభుత్వం ఆడుకుంటున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి సమావేశం జగిత్యాల పట్టణ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ నిజామాబాద్ అభ్యర్థి టీజీవరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల, జగిత్యాల్ నియోజకవర్గ ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్ విజ్ఞప్తి చేశారు. వలస కార్మికుల కొరకు కేరళ తరహాలో ఎన్నారై శాఖను ఏర్పాటు చేయాలని గతంలో ఎన్ని సార్లు భారత కమ్యూనిస్టు పార్టీ అరవిందుకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీతామాత లేని రాముని ఈ దేశ ప్రజలు ఊహించలేరని అయోధ్యలో సీతామాత లేకుండా రాముని ప్రతిష్టించి హిందూ ధర్మాన్ని అవమానించిన అరవిందుకు మోడీకి హిందూ ధర్మాన్ని నిష్టతో పాటించే వాళ్లు ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను పరిశీలిస్తే అది అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉంటుందని మేనిఫెస్టో అమలు కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది కావున నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీడీ కార్మికులను, గల్ఫ్ వలస కార్మిక కుటుంబాలను, శ్రమజీవులు, స్కీం వర్కర్లు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## కోరుట్లలో కేంద్ర బలగాల కవాతు

**సూర్య -కోరుట్ల**



కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 13న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోంచుకోవలని మెట్ పెల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి నందీ చౌక్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను పోలీసులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కును వినియోగించుకోవలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్ బాబు ఎస్సైలు ఈ.కిరణ్ కుమార్, నవీన్, శ్యామ్ రాజ్, పబ్బ కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చినుకు పడితే చిత్తడే...

**- చిన్న వానకు బురదమయమైన రోడ్లు- పట్టించుకోని పాలక వర్గం, అధికారులు**

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. చినుకు పడితే బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం కురిసిన అకాల వర్షానికి చైతన్య నగర్, మార్కెట్ ఏరియా, బోయవాడ, దుబ్బ వాడ తో పాటు తదితర ప్రాంతాల్లో రోడ్లు చిత్తడి, చిత్తడిగా మారాయి. పట్టణంలోని మార్కెట్, బస్టాండ్ కు వెళ్లే రోడ్లు గుంతలమయమై అధ్వానంగా తయారయ్యాయి. దాంతో వాహన దారులు, పాదచారులు ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు. ఇకనైనా పాలకులు, మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడు.

**- టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్.**

**సూర్య జగిత్యాల**



శతాబ్దాల క్రితమే విశ్వ మానవ తత్వాన్ని బోధించిన బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొ న్నారు. శుక్రవారం టీ బీసీ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వరుని 891 జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా బసవ కూడలి లో బసవేశ్వరుని విగ్రహం కు పూలమాలలు వేసి హరి అశోక్ కుమా ర్ , బీసీ జేఏసి సంఘాల ప్రతినిధులు బసవ పురాణం లోని సూక్తులను స్మరించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను తేవడం తో పాటు సంకుచిత ధోర ణులతో దిగజారి పోతున్న నాటి సమాజంలోఅందరూ సమానమనే భావన ను ప్రవచించిన మహనీ యుడని కొనియాడారు. కులాంతర వివాహా లను ప్రోత్సహించి,కుల వ్యవస్థను నిరసించిన బసవేశ్వ రుని భోదనలు నాటి సమాజాన్ని ఓ కుదుపు కుదిపా యన్నారు.ప్రజలందరినీ కులమతాలకు అతీతంగా ఏకం చేశార న్నారు. బసవేశ్వరుని ఆశయాల సాధనకు టీ బీసీ జేఏసీ అది నుంచి కృషి చేస్తోంద న్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్య క్షుడు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, విద్యార్థి జెఏసి ఉమ్మడి జిల్లా ఆద్యక్షుడు ధోనూరి భూమాచారి, నాయకులు వి.ప్రకాష్ రావు, పుప్పాల నర్సింగా రావు,తాడెపు రమణ,లైసెట్టి వెంకట్,పుప్పాల కిషోర్ కుమార్, వొడ్నాల జగన్, కొండెంగారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో చేసే మంచి పనులే మనకు తోడుగా ఉంటాయి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని , ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుపత్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులంతా ఒకే కుటుంబానికి చెందిన వారమని, ఒక ఉద్యోగికి వచ్చిన సమస్య మిగతా ఉద్యోగులను కదిలిస్తుందని పెద్దపల్లి ఉద్యోగులు నిరూపించారని, మానవతా దృక్పథంతో సహ ఉద్యోగి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం ధారాళంగా విరాళాలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మనం సంపాదించిన ఆస్తి, డబ్బు, హోదా చివరికి మనతో ఉండవని,



జీవితంలో చేసే మంచి పనులు మాత్రమే చివరి వరకు మనతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులు తమ కుటుంబంతో తగినంత సమయం గడపాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం లేదా యోగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిస్థితులలో ఉద్యోగులంతా తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులకు త్వరలో ఆర్థిక నిపుణుల ద్వారా నిధుల నిర్వహణ పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజగోపాల్ అనే ఉద్యోగికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు మనమంతా మన వంతు కృషి చేసి వారికి అండగా నిలిచామని, భగవంతుడు ఆశీస్సులతో వారి కుమారుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటాడని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి మరో 10 మందికి సహాయం అందజేసాడని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఆశీస్సులు, బలమైన కాంక్షతో రాజగోపాల్ కుమారుడి ఆరోగ్యం బాగు పడాలని విరాళాలు అందించారని, మన కోరిక, ఆశీస్సులతో ఆ బాబు ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం అజెండాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బోంకూరి శంకర్ లు మాట్లాడుతూ మన సహచర ఉద్యోగి కుమారుని ఆరోగ్యం దెబ్బతిందని, మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ గారి పిలుపుమేరకు ఉద్యోగులంతా ధారాళంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని అన్నారు. జిల్లాలోని టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యోగులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు చెరువు మట్టిని పొలాల్లో వేసుకోవాలి

## -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

జిల్లాలోని రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలని, దీనివల్ల చాలా లాభాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి ఆ మట్టిని పొలాల్లో వేసుకోవాలని, ఆ మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సారవంతమైన మట్టిని పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతమవుతాయని, చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుందని, పంట గుబడి పెరుగుతుందని అన్నారు. చెరువు మట్టి లోతు బట్టి అందులోని పోషకాలు ఆధారపడి ఉంటాయని, ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు పొలంలో మట్టిని నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని , చెరువు మట్టి వేయడం, పచ్చి రొట్ట పెంచడం, పశువుల పేడ ఉపయోగించడం వంటివి చేయడం వల్ల భూమి గుల్లబారి పోషకాలు పెరుగుతాయని మురుగు నీటిపారుదల పెరగడమే కాకుండా ఎరువుల అవసరమూ చాలా వరకు తగ్గుతుందని అన్నారు. చెరువు మట్టిని పొలాల్లో ఉపయోగించడం ద్వారా కరువు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు అందిస్తుందని, దిగుబడి కూడా ప్రతి పంటలోనూ ఎకరానికి 20 నుండి 30 శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో చెరువు మట్టి వేసుకోవాలనుకుంటే సొంత ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులోని మట్టి పూడిక తీసి ట్రాక్టర్లలో లోడ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

# దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

## కాంగ్రెస్ మ్యానిఫెస్టో చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు కి వినతి

సూర్య మంథని

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లక్షలాది దివ్యాంగుల కొరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు వికలాంగుల నెట్వర్క్ (NPDO)రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి జిల్లాకన్వీనర్ ఇనుముల సతీష్ వినతిపత్రం అందించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టో లో దివ్యాంగుల సాధికారత, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని, వారి మనోభావాలు గౌరవిస్తూ స్థానిక ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని మ్యానిఫెస్టో లోని 8వ పేజీలోని 8 వ అంశంగా చేర్చడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దివ్యాంగుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్లు ఇప్పటికే రాజస్తాన్, ఛత్తిష్ గడ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని, అదే విధంగా తెలంగాణ రాష్టంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారూ ఇతర మంత్రివర్గ సభ్యుల సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసే విధంగా మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ హోదాలో చర్యలు తీసుకొని తెలంగాణ రాష్టంలో ఉన్న లక్షలాది మంది దివ్యాంగులకు రాజకీయాల్లో మానసిక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరడం జరిగింది. అందుకు గాను సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రివర్యులు తెలిపినందుకు వారికి తెలంగాణ వికలాంగుల నెట్వర్క్ (%చీూణూ% )సంస్థ తరపున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



# కట్ట మైసమ్మ తల్లి మహోత్సవం...

సూర్య-పెద్దపల్లి టౌన్



ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం మండల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద హోమం, కలశపూజ నిర్వహించారు. గండు రంగయ్య విజయ దంపతులు, భూతగడ్డ సంపత్ స్వప్న దంపతులు, దొడ్డుపల్లి జగదీష్ రజిత దంపతులు హోమయజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కొండపాక శ్రీనివాస్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు గండు రంగయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహించి నేటికి 41 రోజులు గడిచిన సందర్భంగా మండల మహోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. లోక కళ్యాణార్థం పట్టణానికి నైరుతి వైపున శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించినట్టు తెలిపారు. భక్తులు నిత్యం విశేషంగా వస్తున్నారని తెలిపారు. శ్రీ కట్ట మైసమ్మ తల్లికి ప్రతిరోజు దండం పెట్టుకుంటే ఎలాంటి దోషాలు ఉన్న తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరి కొంగుబంగారం అవుతుందని అన్నారు శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు చిమిరాల శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు బులుసు నాగేశ్వర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా ఆలయ గర్భగుడిలో ఫ్లోరింగ్, టైల్స్ ఏర్పాటు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ గర్భగుడిలో మామిడి రాజయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మామిడి హరీష్ ఫ్లోరింగ్ టైల్స్ వేయడానికి ముందుకు రావడం జరిగింది. దానికి సంబంధించిన పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పంచుకోవాలనే సంకల్పం ఉండటం గొప్ప విషయమని హరీష్ ను మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందించారు. మన గ్రామంలోని పురాతనమైన రెండు ఆలయాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరడం జరిగింది ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య, వేము అంజి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

సూర్య-గోదావరిఖని

ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు రామగుండం కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులోకి తీసుకురావడం జరుగుతుందని ఇక్కడి పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. శనివా రం సాయంత్రం 6:00 గంటల నుండి సోమ వారం సాయంత్రం 6:00 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. రామగుండం పోలీస్ కమీషనరరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరగొద్దని, రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించడం, ప్రదర్శించడం చేయవద్దని సూచించారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని, విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలి

**సూర్య గొల్లపల్లి**

రైతులు పండించిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం గొల్లపల్లి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని రాపల్లి, ఇబ్రహీంనగర్ (శ్రీరాములపల్లి) లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,



ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన పంట తడిసిపోతుంది అని, ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ రికార్డులలో ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల వీరశైవ సమాజం వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో రాయికల్ లోని కోరుట్ల బైపాస్ రోడ్డులో గల బస్వేశ్వర విగ్రహం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. 891 వ బసవ జయంతి వేడుకలను పురస్కరించుకునీ సంఘ అధ్యక్షులు సుంటిగీకర్ రాము మాట్లాడుతూ బసవేశ్వరుని గొప్పతనాన్ని ఆయన లింగాయత ధర్మ స్థాపన ద్వార సమాజంలో కుల వ్యవస్థను,వర్ణ భేదాలను,లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్, సంఘ సభ్యులు బస్వరాజు,మధు,విఠల్,నాగ నాథ్,గణేష్,రచన్,రాకేష్,మాధవ్,ప్రకాష్,భరత్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కుటుంబానికి పొనుగోటి పరామర్శ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ఇటీవల వడదెబ్బ తో మృతి చెందాగా ఆయన కుటుంబాన్ని వెల్గటూర్ మాజీ ఎంపిపి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట బి. రామస్వామి, రాందేని కోటయ్య, గెల్లు శేఖర్,బంద్ర గంగాధర్, మాచర్ల రాజేందర్, బోడుక గంగయ్య, గోపతి నరేష్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు

**- పి.డి.ఎస్.యు**

**సూర్య, హుజురాబాద్**

జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ సంస్థల ఆగడాలపై విద్యాశాఖ అధికారికి వినతులు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని అన్నారు. ఎటువంటి అనుమతులు లేనప్పటికీ కూడా పోస్టర్లు, బ్యానర్లు తీసి ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని, గుర్తింపు లేని పాఠశాలల పై ప్రచారాలు నిర్వహిస్తున్న యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా అధికారుల తీరుపై ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని, వేసవి సెలవుల్లో ఇంటింటా ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థలను కొమ్ముకాస్తున్న డీఈవో ని విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం హుజురాబాద్ డివిజన్ అధ్యక్షునిగా కెంసారపు రవితేజ, డివిజన్ ఉపాధ్యక్షునిగా కొయ్యడ రాకేష్, ప్రధాన కార్యదర్శి గా మిడిదొడ్డి అజయ్, సహాయ కార్యదర్శి గా కొయ్యడ శ్రీజ, కోశాధికారిగా బొడిక బన్ని, సభ్యులుగా గాజుల అన్వేష్, పులి నివాస్, దాసరపు పవన్, అంబాల నవీన లను నియమించినట్లు ఆయన తెలిపారు.

## వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని నగదు స్వాధీనం

**- కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమ డబ్బు, మద్యం, ఇతర కానుకల సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో (18,75,651/-)పద్దెనిమిది లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల యాబై ఒక్క రూపాయలను స్వాధీనం చేసుకున్నారు .కరీంనగర్ రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన గుమ్మడి రమేష్ నుండి సరైన ఆధారాలులేని 6,00,000/- ఆరు లక్షల రూపాయలను,మానకొండూర్ మండలం ఊటూరు గ్రామానికి చెందిన పడాల హరీష్ నుండి 12,75,651 పన్నెండులక్షల డెబ్బైఐదువేల ఆరువందల యాభై ఒక్క రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

## సర్దుమణిగిన పెట్రోల్ బంక్,రైతు వివాదం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని జగిత్యాల రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర పెట్రోల్ బంక్ లో ఈ నెల 6న బంక్ సిబ్బంది,ట్రాక్టర్ లో డీజిల్ కు బదులు పెట్రోలు పోయడంతో ట్రాక్టర్ యాజమాని మల్లారెడ్డికి,బంక్ యాజమాన్యంతో జరిగిన వివాదం శుక్రవారం సర్దుమణిగింది.రైతుకు జరిగిన నష్టాన్ని బంక్ యాజమాన్యం చెల్లిస్తానని మందుకు రావడం, ట్రాక్టర్ యజమాని రైతు మల్లారెడ్డి కూడా బంక్ యాజమాన్యాన్ని,సిబ్బందిని దుర్భాషలడినందుకు క్షమాపణ చెప్పడంతో వివాదం ముగిసింది. ఆవేశంతో చేసే పనులు అనర్ధాలకు దారి తీస్తాయని,ఓపికతో చేసే పనులు ప్రశాంతంగా పరిష్కారం అవుతాయని ఇట్టి సమస్య ద్వారా నిరూపితం అయింది.

## ఇసుక ట్రాక్టర్‌తో పారిపోయిన యజమానిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి మానేరు వాగు నుండి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు పట్టుకొనేందుకు వెళ్లగా అదే గ్రామానికి చెందిన తిప్పని సంతోష్ ఇసుక ట్రాక్టర్ తో ఎదురుకాగా అనుమతి పత్రాలు చూపించాలని కోరగా ట్రాక్టర్ యజమాని భయభ్రాంతులకు గురి చేసి ట్రాక్టర్ తో పారిపోయిన సంతోష్ పై పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి శుక్రవారం తెలిపారు.

## నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు.48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చొప్పదండి మాజీ మార్కెట్ చైర్మన్ ఏసురెడ్డి మృతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మాజీ మార్కెట్ చైర్మన్ గుర్రం ఏసురెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.గత కొంత కాలంగా అయన పక్ష వాతానికి గురై మంచానికే పరిమితం అయ్యారు. అనారోగ్యం తీవ్రమై శుక్రవారం సాయంత్రం కన్ను ముశారు.కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘ కాలంగా అయన పని చేశారు. దివంగత మాజీ డీసీసీ ప్రెసిడెంట్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ కు సన్నిహితులుగా ఉండే వారు.1987లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా,1993లో మొట్ట మొదటి చొప్పదండి మార్కెట్ చైర్మన్ గా పదవులు నిర్వహించారు.ఏసురెడ్డి మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను**

## వేగవంతంగా పూర్తిచేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే దిశగా ఏర్పాటు చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో నిర్దేశించిన మేరకు ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకొని పనులన్ని జూన్ 12 లోగా పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలొ పనులను పర్యవేక్షించాలని, మంజూరైన నిధుల ప్రకారం పనులు జరిగి వాటి వివరాలను రికార్డులలో నమోదు చేయాలన్నారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పాఠశాల నిర్వహణను పట్టించుకోకుండా వ్యవహరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, డిసిఓ రామానుజాచారి, మార్కెంటింగ్ అధికారి పద్మావతి, సిపిఓ కొమురయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## -పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా అన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ళ లోని పోలింగ్ కేంద్రాలను, సిరిసిల్ల జూనియర్ కాలేజీలో, వేములవాడ జెడ్పీ పాఠశాల లో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల మరియు వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుకు మౌలిక సదుపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటర్లుకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్



కేంద్రాల వద్ద నీడ ఉండేవిధంగా టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుకు అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనపడే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు గ్రామస్థాయి నుండి ఓటర్లుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద 24/7 పోలీసు/ సీఆర్పీఎఫ్ భద్రతా దళాల పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. సి సి కెమెరాలను, విజటర్స్, సిబ్బంది విధుల రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గముల పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అబ్జర్వర్ కు క్లుప్తంగా వివరించారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఎం సి ఎం సి మీడియా సెంటర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి.గౌతమి, సిరిసిల్ల, వేములవాడ ఆ.ర్డి.ఓ.లు రమేష్, రాజేశ్వర్, డి.పి.అర్. ఓ. వి.శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య బోయినపల్లి**



ఈ నెల 13 వ తేదీన జరుగు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని , ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరెం, మన్వాడా గ్రామలలోని ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగడానికి క్రింద తెలిపిన నిబంధనలు పాటించాలని తెలిపారు. శనివారం సాయంత్రం 06 గంటల నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున పోలింగ్ పోలింగ్ స్టేషన్ ల సమీపంలో ప్రజలు ఎవరు కూడా గుమికూడకూడదు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు అనవసరంగా పోలింగ్ స్టేషన్ ల వద్ద తిరుగుతూ కనిపిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో ఎవరు కూడా గుమి కూడకూడదు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తీసుకపోకూడదు. అభ్యర్థులు 200 మీటర్ల వరకు మాత్రమే వాహనాలు తీసుకపోవచ్చు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాపూరిత ,రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేపటి నుండి సైలెంట్ పీరియడ్ మొదలవుతుంది కావున రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున పై నిబంధనలు ఉల్లగించిన వారిపై చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృధ్విధర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

# ప్రమాదపు అంచుల్లో నగరేశ్వర స్వామి ఆలయ ట్రాన్స్ఫార్మర్

### -భక్తులకు, బద్ది పోచమ్మ ఆలయ ఏరియాలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -పలుమార్లు విన్నవించినా స్పందించని సెస్ అధికారులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ ఏరియాలో గల నగరేశ్వర స్వామివారి ఆలయం ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై ఒక చిన్న చినుకు పడ్డా, కొంచెం గాలి బలంగా వీచినా అక్కడే ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయంతో గంటల తరబడి సంబంధిత ఏరియా ప్రజలు ఇబ్బందులు పడడం జరుగుతుంది. దర్శనానికి విచేస్తున్న భక్తులు కూడా గాలి వీచినపుడు తీగల కదలికలు చూస్తూ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ సెస్ అధికారులకు పలుమార్లు సమస్యను పరిష్కారించా లని విన్నవించినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వెల్లడించారు. ఇప్పటికైనా పట్టణ సెస్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ పైన గల చెట్టు కొమ్మలైనా తొలగించాలి,లేదా ట్రాన్స్ఫార్మర్ పక్కకు జరపాలని కోరుతున్నారు.

## దొంగతనానికి గురైన గ్రామపంచాయతీ ట్రాక్టర్ టైర్లు

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని గడ్డివాని పల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డబ్బా కు చెందిన రెండు టైర్లను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగిందని ఇల్లందకుంట ఎస్సై కి శుక్రవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు . గతంలో కూడా గ్రామ పంచాయతీకి సంబంధించిన ఫ్యాన్, బోర్ మోటార్ ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, ఈ విషయంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం వహించిందని తెలిపారు. కావున ఎలాగైనా నిందితులను తొందరగా గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో గడ్డి శ్రీనివాస్ సల్పాల సాయిలు చింతల ఐలయ్య గొర్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు

# చెక్ పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## – ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ వద్ద పనిచేస్తున్న సిబ్బంది అక్రమ మద్యం, నగదు రవాణా జరగకుండా పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు సిబ్బంది పోలింగ్ పూర్తయ్య వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు 79,75,462/- రూపాయల నగదు,1492 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని రానున్న మూడు రోజులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేసి ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు రవాణా జరగకుండా అరికట్టలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి జిల్లా గ్రీవియన్స్ కమిటీ కి అప్పజెప్పడం జరుగుతున్నరు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## ఎనగల్‌లో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం

**చందుర్తి**



చందుర్తి మండలం ఎనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాంశాల విద్యార్థులకు వేసవి సెలవులలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతారాణి చొరవతో ఉచిత సమ్మర్ క్యాంప్‌లి నిర్వహిస్తున్నారుఇట్టి సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ లో కన్నం రమేష్ కాలిగ్రఫీ లో వొడ్నాల సూర్యనారాయణ బేసిక్ మ్యాథ్స్ లో ఎడ్ల కృష్ణ చైతన్య,కంప్యూటర్ బేసిక్స్ లో గడ్డం శివసాయి శాస్త్రీయ జానపద నృత్యాలలో నునగొండ శ్రీనివాస్,శ్రీరామోజు నరేందర్,ఆటలలో లక్ష్మినారాయణ గార్లు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ రోజూ ఉదయం 8 గం.ల నుండి 10:30 గం. వరకు లిసమ్మర్ క్యాంప్‌లి నిర్వహిస్తున్నారు. సుమారు 40 మంది విద్యార్థులు ఇట్టి శిక్షణను వినియోగించుకుంటున్నారని జిల్లాలో మొదటిసారిగా ఇట్టి లిసమ్మర్ క్యాంప్‌లి నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## బండపల్లి గౌడ సంఘం కార్యవర్గం

**చందుర్తి**



చందుర్తి మండలం బండపల్లి గౌడ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షులుగా భైరగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బుర్ర శంకర్. కోశాధికారిగా తాళ్లపల్లి కాశీనాథం. కార్యదర్శిగా కొండ సత్తయ్య. కార్యవర్గ సభ్యులుగా పల్లి రాజు. కాసారపు ఆంజనేయులు. బుర్ర శ్రీకాంతు. పులి తిరుపతి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర వెంకటి గౌడ్. కొండ లక్ష్మణ్ గౌడ్ , కాసారపు గంగాధర్ గౌడ్. వికృతి ఎల్లయ్య, పల్లి మల్లేశం. ఆషాడ ఎల్లయ్య. బోడిగే కాశీనాథం, అన్ని ప్రవీణ్, నేరెళ్ల సందీప్. కాసారాపు గణేష్ పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో పార్టీ వర్గపోరుతో కమలం వికసిస్తుందా..

- క్యాడర్ లేక సతమతం అవుతున్న బీజేపీ
- పార్లమెంటు పరిధిలో ఒక్క అసెంబ్లీలో గెలవని పరిస్థితి
- మోడీ చరిష్మా పైనే నమ్మకం
- గట్టి పోటీ ఇస్తున్న బీఆర్ఎస్ ,కాంగ్రెస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలవేళ పెద్దపల్లి బిజెపిలో నెలకొన్న వర్గ పోరుతో కమలం పార్టీ వికసిస్తుందా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. నియోజక వర్గంలో ఒక తాటి పైకి రాని నేతలతో ఆ పార్టీ క్యాడర్ అయోమయంలో ఉంది. పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన గోమాసే శ్రీనివాస్ మొన్నటి వరకు కాంగ్రెస్ లో ఉండి ఎన్నికలు సమీపించగానే బిజెపిలో చేరడంతో టికెట్ కేటాయించడం కొంతమంది నేతలను అసంతృప్తికి గురిచేసింది. సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న వారికి కాకుండా వలస వచ్చిన వారికి టికెట్ కేటాయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పార్టీలో క్యాడర్ లేకపోవడం,వున్న వారిని పట్టించుకునే నాయకుడు లేకపోవడంతో పార్టీలో వున్న కొద్ది మంది కూడా ఇతర పార్టీలోకి వలసలు వెళ్లడం పార్టీపై తీవ్ర ప్రభావం చూపు తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క స్థానంలో గెలవక పోవడంతో పాటు... ఏలాంటి ప్రభావం చూపక పోవడం పార్టీకి ప్రతికు లాంశం... దేశవ్యాప్తంగా మోడీ మేనియా నడుస్తున్న సందర్భంలో పార్లమెంట్ పరిధిలో గుర్తింపు ఉన్న నేతకు టికెట్ కేటాయిస్తే గెలిచచ్చే





అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతర్గత విభేదాలతో ద్వితీయ శ్రేణి నాయకులు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం పోవడం నష్టం చేకూర్చే విధంగా ఉంది.ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మానే నమ్ముకొని ఈ ఎన్నికల్లో గెలవడం కోసం ప్రయత్నిస్తున్నారు. మరో వైపు బీఆర్ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తున్న సమయంలో బీజేపి గెలుపు చాల కష్టతరంగా మారింది.



## అకాల వర్షం...అన్నదాతకు నష్టం..

**సూర్య మెట్‌పల్లి:-**

డివిజన్ పరిధిలో పలు చోట్ల అకాల వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షానికి రైతులు ఇబ్బంది పడ్డారు. మామిడి కాయలు నేలరాలాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసింది. కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని కప్పేందుకు టార్పాలిన్లు లేకపోవడంతో రైతులు ధాన్యం కాపాడుకు నేందుకు తిప్పలు పడ్డారు. మెట్‌పల్లి మార్కెట్ యార్డులో గత 20 రోజులుగా రైతులకు గన్ని సంచులు, టార్పలిన్ లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో అకాల వర్షానికి వరి ధాన్యం తడిచి ముద్దాయిందని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

**- రాజన్న సేవలో... ఎస్బీఐ డీజీఎం వివేక్ జెస్వాల్, సినీ దర్శకుడు వేణు**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ని శుక్రవారం ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ జేస్వాల్ కుటుంబ సమేతంగా,సినీ దర్శకులు వెల్దండి వేణు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి శేష వస్త్రం అందించి,లడ్డూ ప్రసాదాలతో పాటుగా స్వామివారి చిత్రపటాలను వారికి అందజేశారు.





## ఎండల భగభగ.. లైట్ బీర్ల కోసం మద్యం ప్రియుల తహ తహ..

**- బీర్ల కొరతతో వైన్స్‌ల ముందు పడిగాపులు**

**సూర్య మెట్‌పల్లి**

రాష్ట్రంలో ఎండలు మండిపోతు న్నాయి. భానుడి భగ భగకు బయ టకు రావాలంటే జనాలు జంకు తున్నారు. ఇంట్లో ఎన్ని ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు ఉన్న ఈ వేడికి తట్టుకోలేని పరిస్థితి. ఈ వేడిమికి జనాలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమయంలో సేద తీరేందుకు మద్యం ప్రియులు బీర్ల కోసం వైన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారు. నో బీర్లు అనే బోర్డు దర్శనమివ్వడంతో నిరాశ చెందుతున్నారు. అయితే పట్టణంలోని పలు వైన్స్ షాప్ లలో గత రెండు రోజుల నుండి బీర్లు పూర్తిగా లేకపోవడం తో గురువారం రాత్రి వైన్స్ షాప్ లకు బీర్ల లోడ్ వచ్చిందని తెలియడం తో మందుబాబులు శుక్రవారం ఉదయం 10 గంటలకే కింగ్ ఫిషర్ బీర్ల కోసం వైన్స్ షాప్ ల ముందు బార్లు తీరారు.కొద్ది రోజుల కిందట కేఎఫ్ లైట్ బీర్లు మాత్రమే దొరకడం లేదని.. మందుబాబులు ఆందోళన చెందిన విషయం తెలిసిందే. తాజాగా హార్డు, లైట్ బీర్లతో పాటు టిన్ లు కూడా దొరకడం లేదని మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలు నిర్వహణకు1500 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు.

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంట్ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించేందుకు 1500 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా పరిధిలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రానున్న రెండు రోజులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు.శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు , బ్యాలెట్ బాక్స్ లకు రక్షణ కల్పించాలని, ప్రతి రూట్ మొబైల్ అధికారి వద్ద ఏదైనా సంఘటనలు జరిగితే స్పందించే అధికారుల మొబైల్ నెంబర్ లిస్ట్ దగ్గర ఉంచుకోవాలని కోరారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల వరకు, పోలింగ్ ముగిసిన తరువాత కౌంటింగ్ సెంటర్ కు ఈవీఎం లు తరలించే వరకు రూట్ మొబైల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు.ఆయా రూట్ లలో ఉన్న మొబైల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్ లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండ చూసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజుకు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి



రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు నియోజకవర్గం లో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు.డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నరు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరు పాల్పడినా, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి మురళీకృష్ణ,సర్వర్,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్ లో చెత్త కుప్పలో నవజాత శిశువు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బస్టాండ్ మరుగుదొడ్ల సమీపంలోని చెత్తకుప్ప వద్ద నవజాత శిశువును శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు పారవేసి వెళ్లారు. నవజాత శిశువుకు చీమలు పట్టడంతో అటుగా వెళుతున్న ప్రజలు చూసి పోలీసులకు సమాచారం అందించారు. హుజురాబాద్ బస్టాండ్‌కు జమ్మికుంట రోడ్డు నుంచి లోపలికి వెళ్లే మార్గంలో ఉన్న చెత్త వద్ద నవజాత శిశువు పడవేసి వెళ్లారు. ఎవరు పడవేశారు అన్న విషయాన్ని సీసీ కెమెరాలు ద్వారా పోలీసులు పరిశీలిస్తున్నారు. కాగా ఈ సంఘటన చూసి మహిళలు, ప్రజలు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# భూసార పరీక్షలతో పంట పండినట్లే !

**సూర్య - పెద్దపల్లి రూరల్**

భూసార పరీక్షల ఆధారంగా సాగులో యాజ మాన్య చర్యలు చేపడితే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి. భూసార మనేది ఎప్పుడూ ఒకలా ఉండదు. వేసే పంటలు, వాడే క్రిమిసంహా రకాలు, ఎరువులను బట్టి మార్పు చెందుతూ ఉంటుంది. ఆయా మార్పు లను ఎప్పటికప్పుడు కనిపెట్టి సాగు చేస్తేనే ఆశించిన ఫలితాలు, అధిక దిగుబడులు వస్తాం యి. రైతులు అనువైన సమయంలో భూసార పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం. వేసవికాలం ప్రారంభమైన నాటి నుంచే మట్టి నమూ నాలు సేకరించడం ప్రారంభమయింది. మట్టినమూనాలు సేకరించి రామగిరి మండలం లో ఉన్న కె వి కె వ్యవసాయ పరిశోధన (భూసార పరీక్షల కేంద్రం) కేంద్రానికి పంపించాలి.

### 8 పారామీటర్లలో భూసార పరీక్షలు..

ఎకరా విస్తీర్ణంలో రైతుల పొలాల నుంచి సేకరించిన మట్టిని 8 పారామీటర్లలో పరీక్షిస్తారు. నేల స్వభావం, ఉదజని సూచిక, లవణ సూచిక, సేంద్రీయ కర్బనం, స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాసియం, సి ఈ సి (క్యాట్ అయాన్ ఎక్స్ఛేన్జ్ కెపాసిటీ) పరీక్షలు నిర్వహిస్తారు. ఇవన్నీ సమతుల్యంగా ఉంటేనే పంటలు అధిక దిగుబడిని ఇస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.


### ప్రామాణిక మట్టి నమూనా సేకరణ

మట్టి నమూనా భూమి విస్తీర్ణం మట్టి వాళ్ల ను మట్టి రంగును బట్టి సేకరించాల్సి ఉంటుంది. ఒకటి నుండి ఐదు ఎకరాల భూమిని ప్రామాణికంగా తీసుకొని 10 నుండి 15 చోట్ల మట్టి నమూనాలు సేకరించాలి. పొలంలో త్రిభుజాకారంలో 15 నుండి 20 సెంటీమీటర్ల వరకు తీసి పై నుండి కింది వరకు ఒక ఒక ఒక పక్కగా సేకరించాలి. ఆ విధంగా 10 నుండి 15చోట్ల నుండి సేకరించిన మట్టిని చతుర్ భాగా పద్ధతిలో ఒక కిలో వచ్చే వరకు చేయాలి.

**మట్టి నమూనాలను సేకరించడం లో మెళుకువలు:**

**మట్టి నమూనా సేకరించ కూడని ప్రదేశాలు:**

-పొలం యొక్క వరాల దగ్గర సేకరించకూడదు.
-చెట్టు నీడ దగ్గర సేకరించకూడదు.



-బోరు బావులు, నీరు పొసే చోట సేకరించకూడదు.
-బండరాళ్లు ఉన్న చోట సేకరించకూడదు.
అతి ముఖ్యంగా మందులు కలుపుకునే చోట సేకరించకూడదు.

మట్టి నమూనా సేకరించే విధానం:

- భూసార పరీక్ష ఫలితాలు మనం సేకరించే మట్టి నమూనాల మీద ఆధారపడి ఉంటాయి. కనుక మట్టి నమూనాలను ఒక ఎకరం విస్తీర్ణంలో ఒక చోటు నుంచే కాకుండా 10 నుంచి 15 ప్రదేశాల నుంచి తీయాలి.
- ఎంపిక చేసిన పొలంలో జిగ్ జాగ్ (ఎగుడు దిగుడు) పద్ధతిలో 10 నుండి 15 చోట్ల గుర్తులు పెట్టాలి.
- తర్వాత గుర్తులు పెట్టిన చోట నుంచి చెత్త చెదారం తొలగించి శుభ్రపరచాలి. శుభ్రపరిచిన చోట పైన చూపించిన విధంగా "%ు%" ఆకారంలో గుంతలు తీయాలి.
- ఆ గోతులలో ఒక అంగుళం (2.5 సి.మీ) మట్టిని సేకరించాలి.
- మీ పొలంలో 10 నుంచి 15 చోట్ల సేకరించిన మట్టిని ఒక కుప్పగా పోసి బాగా కలపాలి.
- ఈ విధంగా బాగా కలిపినా మట్టిని గుండ్రంగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. పై రెండు భాగాలను A,Cలు గా.. కింద రెండు భాగాలను B,D భాగాలుగా గుర్తించాలి.
- వీటిలో రెండు ఎదురు ఎదురుగా ఉన్న భాగాలను (B,D) కలిపి మిగిలిన రెండు భాగాలను (A,C) ను తొలిగించాలి. ఇప్పుడు మిగిలిన (B,D) భాగాలను బాగా కలిపి మళ్లీ గుండ్రంగా చేసుకోవాలి.
- ఈ విధంగా గుండ్రంగా చేసుకున్న మట్టిని మరల ముందుగా విభజించినట్టుగా నాలుగు భాగాలుగా చేసి ఎదురు ఎదురుగా ఉన్న భాగాలను (A,C) కలిపి మిగిలిన రెండు భాగాలను (B,D) ను తొలిగించాలి.
- ఈ విధంగా 10-15 చోట్ల నుంచి సేకరించిన మట్టిని అర కిలో మట్టి నమూనా వచ్చే వరకు చేసుకోవాలి.
- తరువాత ఈ మట్టి నమూనాను నీడలో ఆరబెట్టి పరిశుభ్రమైన, గుడ్డ సంచిలో నింపి మీ దగ్గరలో ఉన్న కృషి విజ్ఞన కేంద్రం కు పంపించాలి.

భూసార పరీక్షా కేంద్రం ద్వారా నేల రంగు స్వబావం వంటి భౌతిక లక్షణాలు కాక ఉదజని సూచిక,లవణ పరిమాణం, సేంద్రియ కర్బనం, లభ్యం నిర్ధారిస్తారు. సమస్యాత్మక భూముల్లో సున్నం,జిప్సం వేయాలిసన పరిమాణాన్ని నిర్ణయిస్తారు. అవసరానికి అనుగుణంగా కూడా తెలుపుతారు.

### నమూనాలతోపాటు రైతు వివరాలు..

నమూనా సేకరించిన పొలానికి సంబంధించి రైతు పేరు, గ్రామం, మండలం, సర్వే నంబర్, కావాల్సిన పంట, ఇంతకు ముందు వేసిన పంట, వాడిన ఎరువులు, వేయబోయే పంట వంటి వివరాలు కాగితంపై రాసి నమూనా మట్టితో కలిపి పరీక్ష కేంద్రాలకు పంపించాలి.

### భూములకు హెల్త్ కార్డులు

మట్టినమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించిన అనంతరం భూసార పరీక్షల ఆధారంగానే రైతులకు ఎరువుల సిఫార్సు కలిగిన సాయిల్ హెల్త్కార్డులు అందజేస్తారు. రైతుల పొలాల్లో సేకరించిన మట్టినమూనాలను అగ్రిల్యాబ్లలో పరీక్షించి వచ్చిన నివేదిక ఆధారంగా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలి, ఏయే యాజమాన్య పద్ధతులు పాటించాలనే వివరాలు నమోదు చేసిన కార్డులు అందిస్తారు.

### భూసార పరీక్ష తో అధిక దిగుబడి...

**- పిల్లి కిరణ్ శాస్త్రవేత్త**
**కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి మండలం.**



ఆధునిక వ్యవసాయంలో భూసార పరిరక్షణ దృశ్య తొలకరిలో వేసవి దుక్కులు, నేల స్వభావం, లక్షణాలు కనుగొనేందుకు భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతైనా ఉంది. తద్వారా సరైన ఎరువులు యాజమాన్యం పాటించి నాణ్యమైన అధిక దిగుబడిని సాధించేందుకు అవకాశం ఉంటుంది.

# ఎన్నికల విధుల గురించి సూచనలు చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రాంనగర్ లో గల పోలీస్ ట్రైనింగ్ కళాశాల మరి యు కరీంనగర్ బైపాస్ లో గల కమిషనరేట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ యందు శుక్రవారం ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు ఎన్ని కల రోజు నిర్వహించు విధుల గురించి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పలు కీలక సూచనలు చేసారు. ఎన్నికలరోజు ముందు నాడే అనగా ఆదివారం రోజున ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని, ఈవీఎంలను స్వీకరించిన తరువాత వాటికి భద్రతగా వారితో పాటు , కేటాయించబడిన పోలింగ్ లొకేషన్ , కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించబ డినప్పటికీ పోలింగ్ రోజున ఉదయం 06 గంటలకే విధులకు హాజరై సంసిం ద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లను క్యూ పద్దతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే మహిళలు , వృద్ధులతోపాటు అన్ని వర్గాల ప్రజలతో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి వాటిని నివారించేందుకు రూట్ ఆఫీసర్ , స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని ఆయా అధికారుల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని , సమస్యలు తలెత్తితే వెంటనే వారికి తెలపాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రినిసిపాల్ శ్రీని వాస్ తో పాటు కమిషనరేట్ పోలీస్ సెంటర్ ప్రిన్సిపల్ ఏ లక్ష్మినారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల పరిశీలన

**- వాల్గొండా వివొఎ పై చర్యలు తీసుకుంటాం: ఏపిఎం**

**సూర్య మల్లాపూర్**

మండలంలోని వాల్గొండా గ్రామంలో వడ్లు తూకం వేస్తలేరు ఎక్కడి ధాన్యం అక్కడే అనే శీర్షికణ నేటి దినపత్రిక సూర్య లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఐకెపి ఏపిఎం దేవరాజ్, సీసి లక్ష్మీ రాజం లు వాల్గొండా ఐకెపి సెంటర్ ను పరిశీలించారు. కాంటా నిర్వహణ నిలిపి వేసి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వివొఎ శ్రీనివాస్ ను విచారించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. వివొఎ సరైన సమాధానం తెలపకపోవడంతో ప్రస్తుతం మార్కెటింగ్ బాధ్యతల నుండి తొలగించి కమిటీ సీఆర్పి కి అప్పగించారు. వివొఎ నిర్లక్ష్య వైఖరి పై జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు తెలుపుతూ ఉన్నత అధికారుల ఆదేశానుసారం తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసి మిల్లులకు పంపాలని వివొఎ, కమిటీ సభ్యులను సూచించారు.

# ధాన్యం తరుగు తీయకుండా త్వరగా తరలించాలి...

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య బీర్పూర్**



దాన్యం తరుగు తీయకుండా త్వరగా తరలించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం బీర్పూరు మండల కేంద్రంలో మోతీ నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,అకాల వర్షాలకు తడిసిన ధాన్యం ను పరిశీలించారు. వారి వెంట జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, నాయకులు మహిపాల్ రెడ్డి, హరీష్, సుమన్, సుధాకర్,నరేందర్, మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు,యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్ ,ప్రధాన కార్యదర్శి అజిత్ రావు, రైతులు,నాయకులు,తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో లోకసభ ఎన్నికలు మే 13వ తేదీ సోమవారం నాడు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలగకుండా, సజావుగా సాగేలా తీసుకునేటువంటి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సి.ఆర్.పి.సి. అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు తేదీ 11-05-2024, శనివారం రోజు సాయంత్రం 06 గంటల నుండి తేది 13-05-2024 సోమ వారం నాడు పోలింగ్ ముగిసేవరకు, ఒకవేళ రీపోల్ జరిగితే అవికూడా ముగిసేవరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిలోని కారణంచేత సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు.పై ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### మద్యం దుకాణాల మూసివేత

తెలంగాణ రాష్ట్రంలో లోకసభ ఎన్నికలు మే 13వ తేది సోమవారంనాడు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా తాడి దుకాణాలు, వైన్ దుకాణాలు,లిక్కర్ దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లలో మద్యం సరఫరా, క్లబ్బులు, స్టార్ హోటల్ లో మద్యం సరఫరా మరియు మద్యాన్ని అమ్ము లేదా అందించే ఇతర దుకాణాలలోతేదీ: 11-05-2024, శనివారం రోజు సాయంత్రం 06 గంటల నుండి తేది 13-05-2024 సోమవారంనాడు పోలింగ్ ముగిసేవరకు, ఒకవేళ ఏదైనా రీపోల్ జరుపుటకు నిర్ణయించినట్లయితే ఆరోజు కూడా కరీంనగర్ కమీషనరేట్ పరిధి వ్యాప్తంగా మద్యాన్ని అమ్మకం, సరఫరా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు అన్నదాన కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలం లోని గోడిసెల పేట, గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు అన్నదాన కార్యక్రమం కందికట్ల రాజేష్, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గోపు రాకేష్, గ్రామ ప్రజలు,యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.